సమావేశము – IV
వాల్యూము – III
నెం. 5

వెల : రూ. 5.00
31 మార్చి, 2016
గురువారం,
(శక. సం. 1937
చైత్రం – 11)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


| | | | పేజి నెం. |
|---|---|---|---|
| I. | సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు :<br>2011 - 12 సంవత్సరపు పంచాయతీ రాజ్ సంస్థల, మున్సిపల్ కార్పొరేషన్ల, నగర పంచాయతీల మొదలైన వాటికి సంబంధించిన నివేదిక ప్రతి సమర్పణ. | ... | 01 |
| II. | సభా కార్యక్రమం : ప్రకటన | ... | 01 |
| III. | ప్రభుత్వ బిల్లు:<br>2016, తెలంగాణ (చిన్న వ్యవసాయదారులు, వ్యవసాయ కార్మికులు మరియు గ్రామీణ వృత్తిదారులు) ఋణ సహాయం కొరకు కమీషను బిల్లు (2016, L.A. Bill No.9). | ... | 02 |
| IV. | సభా కార్యక్రమం :<br>అ) ప్రకటన .<br>శ్రీ టి. భాను ప్రసాదరావు, శ్రీ వి. భూపాల్‌రెడ్డి గార్లు PAC, PUC కమిటీలలో సభ్యులుగా ఎన్నిక కావడం గురించి. | ... | 04 |
| V. | లఘు చర్చ :<br>రాష్ట్రంలోని నీటిపారుదల వ్యవస్థ గురించి. | ... | 04 |
| VI. | నాలుగవ సమావేశపు గణాంక వివరముల పట్టిక | ... | 08 |


* * *

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎస్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (నాల్గవ సమావేశపు – పదునైదవ రోజు)

## గురువారము, మార్చి 31, 2016

**(సభ ఉ. గం. 11.00 లకు ప్రారంభమైనది**
**గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

MR. CHAIRMAN: Item No.I - All the papers are deemed to have been laid on the Table:

### I - PAPERS LAID ON THE TABLE

A copy of the Consolidated Audit and Review Report on the Accounts of Panchayat Raj Institutions, Municipal Corporations & Nagar Panchayats, Municipal Councils, Agricultural Market Committees and Zilla Grandhalaya Samsthas for the year 2011-2012, pertaining to the undivided State of Andhra Pradesh, as required under Section 11 (1) (2) of the Andhra Pradesh State Audit Act, 1989 and Rule 10 of A.P. State Audit Rules, 2000.

MR. CHAIRMAN: **Short Discussion on Irrigation System in the State.**

SRI SYED ALTAF HYDER RAZVI (ASSEMBLY CONSTITUENCY): Sir, the note has been given just now. Atleast we can go through this and then, we were told that there will be presentation. Once the presentation is given and when we go through the note, we can have proper discussions. From my Party side, I would suggest that we go through this and then, take up the Short Discussion on Irrigation System in the State.

శ్రీ యం.యస్ ప్రభాకర్ రావు (స్థానిక సంస్థలు - హైదరాబాద్) : అధ్యక్షా, మన రాష్ట్రానికి నీటిపారుదల చాలా ముఖ్యమైనది. గౌరవ ముఖ్యమంత్రి గారు అక్కడ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్నారు. ప్రజెంటేషన్ అయిన తర్వాత దాని గురించి మాట్లాడేందుకు మాకు అవగాహన వస్తుంది. దయచేసి ఆ ప్రజెంటేషన్ వీక్షించడానికి అనుమతి ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి (ఉపాధ్యాయ నియోజక వర్గం - మహబూబ్ నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్) : అధ్యక్షా, శాసనసభలో గౌరవ ముఖ్యమంత్రి గారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఉంది. కనుక అది పూర్తయిన తరువాత మనం ఇక్కడ చర్చ ప్రారంభించినట్లయితే బాగుంటుందని మా అభిప్రాయం.

శ్రీ బలసాని లక్ష్మీనారాయణ (స్థానిక సంస్థలు - ఖమ్మం) : అధ్యక్షా, ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి గారు శాసనసభలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సాగునీటి ప్రాజెక్టుల గురించి వివరిస్తున్నారు. దయచేసి మిమ్మల్ని కోరేదేమిటంటే, మాకు శాసనసభలో గౌరవ ముఖ్యమంత్రి గారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ని చూసేందుకు అవకాశం కల్పించిన తరువాత ఇక్కడ చర్చ కొనసాగిస్తే బాగుంటుంది. అక్కడ చూసిన తరువాత మనకు కూడా ఒక అవగాహన వస్తుంది. కాబట్టి మీరు నిర్ణయం తీసుకోవాల్సిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ ఉల్లోల్ల గంగాధర్ గౌడ్ (శాసన సభ నియోజక వర్గం) : అధ్యక్షా, ఈ రోజు శాసనసభలో సాగునీటి ప్రాజెక్టుల అంశంపై చర్చించాల్సి ఉంది. ఏకగ్రీవంగా అందరం కలిసి పవర్

పాయింట్ ప్రజెంటేషన్ చూసిన తరువాత చర్చను చేపడితే బాగుంటుందని సభలోని తోటి సభ్యులందరినీ నేను కోరుతున్నాను. ఆ విధమైన కార్యక్రమాన్ని తిలకించిన తర్వాత తదుపరి సాగునీటి ప్రాజెక్టుల అంశంపై చర్చను చేపడితే బాగుంటుంది. కాబట్టి ఈ విధంగా గౌరవ అధ్యక్షులు నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని నా అభిప్రాయం.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి (ఉపాధ్యాయ నియోజక వర్గం-మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్): అధ్యక్షా, తెలంగాణ వచ్చిందే, నీళ్లు, నిధులు, నియామకాల కొరకు. నిధులైపోయినాయి, నియామకాలైపోయినాయి. నీళ్ల గురించి స్వయంగా గౌరవ ముఖ్యమంత్రి గారే మన రాష్ట్రంలో ఏ, ఏ ప్రాజెక్టులు చేపడుతున్నామనేటువంటి విషయం మీద ఒక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తున్నారు. కాబట్టి మా అందరి అభిప్రాయమేమిటంటే, ఈ సభను వాయిదా వేసి, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ముగిసిన తరువాత ఇక్కడ చర్చిస్తే బాగుంటుందనేది మా అభిప్రాయం.

మిస్టర్ ఛైర్మన్: హౌస్ యొక్క మూడ్‌ను గమనించిన తర్వాత ప్రతిపక్షం, అధికార పక్షం అని కాకుండా, అలాగే నామినేటెడ్ సభ్యులతో సహా, సాగునీటి ప్రాజెక్టుల అంశంపై జరుగుతున్న Power Point Presentationని చూడడానికి అవకాశమివ్వాలని కోరిన దృష్ట్యా రెండు గంటల పాటు సభను వాయిదా వేస్తున్నాను.

(Then the House adjourned at 11.06 a.m. to meet again after two hours)

3.20 మ.

(భోజన విరామానంతరం సభ తిరిగి మధ్యాహ్నం గం. 3.25 ని.లకు సమావేశమయింది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు)

## II - ANNOUNCEMENT

MR. CHAIRMAN: I am to announce to the House that I have received a message from the Speaker of the Telangana Legislative Assembly that in accordance with the Rule 123 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly, I transmit to the Telangana Legislative Council "The Telangana State Commission for Debt Relief (Small Farmers, Agricultural Labourers and Rural Artisans) Bill, 2016 (L.A. Bill No. 9) (As passed by the Assembly) on 31-03-2016.

The above Bill will be taken-up in the Council today.

Now, I request the Deputy Chief Minister to move the Motion for taking into consideration of the said Bill.

## III - GOVERNMENT BILL

**The Telangana State Commission for Debt Relief (Small Farmers, Agricultural Labourers and Rural Artisans) Bill (L.A. Bill. No. 9) (As passed by the Assembly)**

**SRI MOHAMMED MAHMOOD ALI:** I beg to move:

"That the Telangana State Commission for Debt Relief (Small Farmers, Agricultural Labourers and Rural Artisans) Bill, 2016 be taken into consideration"

MR. CHAIRMAN: Motion moved. Now the discussion on the Bill.

శ్రీ ఎస్. రామచంద్రరావు (పట్టభద్రుల నియోజక వర్గం - మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్) : అధ్యక్షా, ఒక మంచి ఉద్దేశ్యంతో ఈ బిల్లును ప్రవేశపెట్టిన ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను. ప్రైవేటు అప్పులతో బాధపడుతూ, హింసించబడుతున్న రైతులకు ఈ బిల్లు ద్వారా ఎంతో మేలు జరుగుతుందనుకుంటున్నాను. శాసన సభలో కూడా దీనికి సంబంధించి అనేక సూచనలు వచ్చాయి. దీనిపై గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా స్పందించడం జరిగింది. ఈ బిల్లు యొక్క ముఖ్యోద్దేశ్యం పూర్తిగా నెరవేరాలని కోరుకుంటూ, ప్రభుత్వానికి మరొకసారి అభినందనలు తెలుపుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు (శాసనసభ నియోజక వర్గం) : అధ్యక్షా, ఈ బిల్లును ప్రవేశపెట్టిన గౌరవ ఉపముఖ్యమంత్రిగారిని నేను అభినందిస్తున్నాను. ఈ బిల్లు ద్వారా ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దగ్గర పేద రైతులు రుణం తీసుకుని, ఇబ్బందులకు గురవుతుంటే, ప్రభుత్వం చట్టపరంగా చర్య తీసుకునే అవకాశం ఏర్పడుతుంది. పేద ప్రజలు

లబ్ధిపొందే వీలు కూడా ఉంది. కాబట్టి ఇంత చక్కటి బిల్లును నేను పూర్తిగా బలపరుస్తున్నాను.

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్: అధ్యక్షా, ఈ రోజు ఒక మంచి బిల్లు టి.ఆర్.ఎస్. ప్రభుత్వం ద్వారా రావడం, చిన్నకారు, సన్నకారు రైతులకు మరియు కార్మికులకు చాలా మేలు జరుగుతుంది. ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల దగ్గర రుణాలు తీసుకుని, తిరిగి చెల్లించలేని పరిస్థితులలో, వారి వేధింపులు మనం చూస్తున్న సందర్భంలో ఈ బిల్లును తీసుకువచ్చి, హైకోర్టు రిటైర్డ్ జడ్జిగారి నేతృత్వంలో ఒక కమీషన్ కూడా ఏర్పాటు చేయడం చాలా అభినందనీయం. ఇందులో చిన్న,సన్నకారు రైతులతో పాటు, మేధావులను కూడా సభ్యులుగా వేయడం చాలా మంచి విషయం. గత ప్రభుత్వాల కాలంలో ఇటువంటి చట్టం తీసుకురావలసిందిగా మేము ఎన్నోసార్లు కోరినప్పటికీ, ఎవరూ పట్టించుకోలేదు. కాని ఈ రోజు మన ప్రభుత్వం చిన్న రైతులకు, లేబరర్స్‌కు ఇతర వర్గాలకు రక్షణ కల్పించడానికి ఈ చట్టం తీసుకురావడం జరిగింది. ఈ బిల్లును అందరం కలిపి ఏకగ్రీవంగా ఆమోదించినట్లయితే, భవిష్యత్తులో పేద వర్గాలవారికి మేలు జరుగుతుంది కాబట్టి, ఈ బిల్లును పాస్ చేయవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ బలసాని లక్ష్మీనారాయణ: అధ్యక్షా, ప్రభుత్వం ప్రవేశపెట్టిన చిన్న, సన్నకారు, చేతి వృత్తులు మరియు కుల వృత్తులు చేసుకునేవారు ప్రైవేటు వ్యక్తుల దగ్గర లోన్ తీసుకుని, అనేక రకాలుగా ఇబ్బందులు పడుతూ, వేదింపులకు గురవుతున్న విషయం దృష్టిలో పెట్టుకుని, వడ్డీలకు వడ్డీలు పెరిగి ఆత్మహత్యలు కూడా జరుగుతున్న విషయం గమనించి, ప్రభుత్వం స్పందించి, ఈ బిల్లు తీసుకురావడం చాలా హర్షణీయం. అందుకని ఈ బిల్లుకు మేమందరం కూడా సంపూర్ణంగా మద్దతు తెలుపుతున్నాము.

శ్రీ పట్నం నరేందర్ రెడ్డి (స్థానికసంస్థలు - రంగారెడ్డి): అధ్యక్షా, చిన్న, సన్నకారు రైతులు, కార్మికుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని, ఈ బిల్లును ప్రవేశపెట్టినందుకు నేను ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. చాలామంది రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల చేతిలో ఇబ్బందిపడుతూ, మోసపోతున్నారు. ఈ బిల్లు ద్వారా అందరికీ మంచి జరుగుతుంది కాబట్టి, మేము దీన్ని పూర్తిగా బలపరుస్తున్నాము.

శ్రీ సుంకరి రాజు (స్థానిక సంస్థలు - రంగారెడ్డి) : అధ్యక్షా, గౌరవ ఉపముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లును నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ బిల్లు ఎంతో మేలు చేసే విధంగా ఉంది. కాబట్టి ఇందుకు మా పూర్తి మద్దతు తెలుపుతున్నాము.

శ్రీ కర్నె ప్రభాకర్ (నామినేటెడ్) : అధ్యక్షా, సన్నకారు రైతులు మరియు వ్యవసాయ కూలీల కొరకు రక్షణగా నిలబడే ఈ బిల్లును ప్రవేశపెట్టిన గౌరవ ఉపముఖ్యమంత్రిగారిని అభినందిస్తూ, ఈ బిల్లును నేను సంపూర్ణంగా సమర్థిస్తున్నాను.

శ్రీ కసిరెడ్డి నారాయణ రెడ్డి (స్థానిక సంస్థలు - మహబూబ్‌నగర్) : అధ్యక్షా, గౌరవ ఉపముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన ఈ బిల్లును నేను పూర్తిగా బలపరుస్తున్నాను.

శ్రీ నారదాసు లక్ష్మణరావు (స్థానిక సంస్థలు – కరీంనగర్) : అధ్యక్షా, చిన్న, సన్నకారు రైతులు, కార్మికులకు, కూరగాయలు అమ్ముకునే వారికి, రోడ్లమీద చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారికి ఈ బిల్లు ఎంతో రక్షణగా, ఉపయుక్తంగా ఉంటుందని చెప్పి నేను భావిస్తున్నాను. పేద, అల్పాదాయ వర్గాలకు ఎంతో లాభం చేకూర్చే ఈ బిల్లును నేను పూర్తిగా బలపరుస్తున్నాను. ఈ సందర్భంగా ఈ బిల్లును ప్రవేశపెట్టిన గౌరవ ఉపముఖ్యమంత్రిగారిని నేను అభినందిస్తున్నాను. ఈ బిల్లును సభ ఏకగ్రీవంగా ఆమోదించాలని నేను కోరుతున్నాను.

డా. ఆర్. భూపతి రెడ్డి (స్థానిక సంస్థలు– నిజామాబాద్) : అధ్యక్షా, ఈ రోజు ఉపముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లుకు నేను సంపూర్ణంగా మద్దతు తెలుపుతున్నాను. చిన్న రైతులు మరియు చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునే వారికి ఈ బిల్లు చాలా సహాయకారిగా ఉంటుందని భావిస్తూ, సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాను.

శ్రీ మహమ్మద్ సలీం (శాసన సభ నియోజక వర్గం) : అధ్యక్షా, ఈ బిల్లును ప్రవేశపెట్టిన మన ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను. భారతదేశంలో ఇప్పటివరకు ఏ రాష్ట్రంలోనూ ఇటువంటి బిల్లు పెట్టలేదు. అదే విధంగా ఈ రోజు శాసన సభలో ఇరిగేషన్ గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారిని నేను అభినందిస్తున్నాను. ఈ బిల్లును నేను పూర్తిగా బలపరుస్తున్నాను.

MR.CHAIRMAN: The question is:

"That the Telangana State Commission for Debt Relief (Small Farmers, Agricultural Labourers and Rural Artisans) Bill, 2016 be taken into consideration"

(Pause)

Motion was carried and the Bill was considered.

**CLAUSES 2 TO 21, CLAUSE 1, ENACTING FORMULA & LONG TITLE**

MR. CHAIRMAN: There are no amendments to the Clauses 2 to 21, Clause 1, Enacting Formula & Long Title. Motion moved. The question is:

"That the Clauses 2 to 21, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill"

(Pause)

Motion was carried and the Clauses 2 to 21, Clause 1, Enacting Formula & Long Title were added to the Bill.

**SRI MOHAMMED MAHMOOD ALI :** I beg to move:

"That the Telangana State Commission for Debt Relief (Small Farmers, Agricultural Labourers and Rural Artisans) Bill, 2016 be passed"

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Telangana State Commission for Debt Relief (Small Farmers, Agricultural Labourers and Rural Artisans) Bill, 2016 be passed"

(Pause)

Motion was adopted and the Bill was passed.

## IV - ANNOUNCEMENT

MR. CHAIRMAN: I am to announce to the House that the following Members are declared to have been duly elected to serve on the Committee on Public Accounts Sri T. Bhanu Prasad Rao and the Committee on Public Undertakings Sri V. Bhoopal Reddy.

## V - SHORT DISCUSSION ON IRRIGATION PROJECTS IN TELANGANA STATE

శ్రీ ఎన్. రామచంద్రరావు : అధ్యక్షా, ధన్యవాదాలు. ఈ రోజు భారతదేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా శాసన సభలో ముఖ్యమంత్రిగారు పవర్‌పాయింట్ ప్రజంటేషన్‌తో ఇరిగేషన్ పాలసీ గురించి, అదే విధంగా ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి సాగునీటి ప్రాజెక్టుల గురించి మూడు గంటలపాటు వారు చెప్పిన విషయాలు వింటూ, విజ్యువల్స్ చూస్తూ, ఆ కార్యక్రమంలో నేను కూడా పాల్గొనడం జరిగింది. తెలంగాణ భూభాగంలో ప్రవహిస్తున్న నదులు మనకు పైనుండి రావడము, అటు కర్నాటకగాని, ఇటు మహారాష్ట్రనుండిగాని, ఈ రెండు రాష్ట్రాలు వాడుకున్న తరువాత, ఆ మిగులు జలాలు మనకు రావడం, అదే విధంగా ఈ రెండు జీవ నదులు ఈ రోజు మన తెలంగాణ ప్రాంతం నుండి ప్రవహిస్తున్నప్పటికి కూడా, ఇక్కడ ప్రతి పంట చేను కూడా నీటి కొరకు అల్లాడిపోతున్నది. కాబట్టి మన నీటిపారుదల సౌకర్యాలు మెరుగుపడితేనే రైతుకు మంచి పంట దక్కుతుంది. ప్రతి చేనుకు నీరు అనే ముందు చూపుతో ప్రభుత్వ ఇరిగేషన్ పాలసీని ముందుకు తీసుకుపోతే, రైతు బాగుపడతాడు. అప్పుడే బంగారు తెలంగాణ ఏర్పడటానికి అవకాశం ఉంటుంది.

వాస్తవానికి ఆ రోజు తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు, భారతీయ జనతా పార్టీ కూడా ప్రత్యేక తెలంగాణ కావాలనే ఆలోచనతోనే ఆ బిల్లుకు మద్దతు పలికింది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత, ఇక్కడ జరిగిన

రైతుల ఆత్మహత్యలు నేపథ్యంలో మనందరం ఇదే హౌజ్‌లో మరియు శాసన సభలో చర్చించి, దీనికి ముఖ్యమైన కారణం రైతులు సాగుచేస్తున్న భూములకు సరైన నీటి వసతి లేక, పంటలు పండకపోవడం వల్ల ఇటువంటి అనర్థాలు జరుగుతున్నాయని మనందరమూ ఏక కంఠంతో చెప్పడం జరిగింది.

3.40 మ. అధ్యక్షా, తెలంగాణ ప్రాంతంలో జరుగుతున్నటువంటి అనేక అంశాలపైన రాష్ట్రంలో బిల్లు పెట్టినప్పుడు కూడా మేము మీకు సపోర్టు చేయడం జరిగింది. నేను మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ప్రాంతానికి చెందిన పట్టభద్రుల నియోజకవర్గం నుండి గెలిచిన వ్యక్తిని. నేను మహబూబ్ నగర్‌కు వెళ్లినప్పుడు అక్కడ ప్రజలు, రైతులు అనేక సమావేశాలను ఏర్పాటు చేయడం జరిగింది. నెట్టెంపాడు, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, పాలమూరుకు వచ్చే నీటి విషయంలో రైతులు అందరూ మా పొలాలకు నీళ్లు రావాలని వివాదాలు, ఆందోళనలు జరిగాయి.

ఈ రోజు నీటి విషయంలో వివాదాలు రాష్ట్రాల మధ్య జరిగినటువంటి అంశాలను మనం చూసాము. ఇటు ప్రక్కనున్న ఆంధ్ర, మహారాష్ట్ర ఈ రెండు రాష్ట్రాలతోటి మంచిగా ఉండి అక్కడి రైతులకు, ఇక్కడి రైతులకు నష్టం జరగకుండా నీటి విషయంలో మన వాటాను మనం తీసుకోవాలని ముఖ్యమంత్రిగారు అన్నారు అది వాస్తవమైన విషయం. బ్రైఫర్‌కేషన్ యాక్ట్‌లో నీటి విషయంలో మన రాష్ట్రవాటా మనకు రావలసినదే దాని విషయంలో ఎక్కడ కూడా తగ్గవలసిన అవసరం లేదు.

అనేకమైనటువంటి ప్రాజెక్టుల గురించి మన ముఖ్యమంత్రిగారు చెప్పారు. మేడిగడ్డ, ప్రాణహిత, చేవెళ్ల రీడిజైనింగ్ గురించి గతంలో కూడా వివాదాలు వచ్చాయి. ఈ వివాదాన్ని ప్రజలలో ఉన్న అపోహలను, రాజకీయ పార్టీలకు ఉన్న అభ్యంతరాలను చెప్పడం జరిగింది. ఈ రోజు రీడిజైనింగ్ గురించి వారు చెప్పారు. అన్ని ప్రతిపక్ష పార్టీల వారిని పిలిపించి వాళ్లని సమాధాన పరచవలసిన అవసరం ఉంది. దేనికి ఎంత ఖర్చు పెడుతున్నాం అన్న దానిని గురించి చెప్పడం జరిగింది. ఇప్పటికే కొన్ని కోట్ల రూపాయాల ప్రజాధనం ప్రాజెక్టుల మీద పెట్టడం జరిగింది. మరి వాటి యొక్క పరిస్థితి గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది. తెలంగాణలో ఎక్కువగా ప్రవహించేది కృష్ణా, గోదావరి. ఈ విషయంలో మనకు రావలసిన వాటా తీసుకోవలసినదే. మన రాష్ట్రంలో కృష్ణాలో చూసినా, గోదావరిలో చూసినా నీళ్లు లేవు. అక్కడ నీళ్లు ఉంటేనే మనకు నీళ్లు వస్తాయి. వారు ఎన్ని టి.యం.సీ.లు వస్తే లక్ష ఎకరాలకు నీళ్లు ఇస్తారని చెప్పారో అవన్నీ మరియు దేవుని పైన కూడా ఆధారపడాలి వానలు రావాలి, పై రాష్ట్రాలవారు నీళ్లు వదలాలి, ప్రక్కరాష్ట్రాల వివాదాలను స్నేహశీలతతో సమస్యలను అధిగమించాలి. వీటి అన్నింటిని దాటితేనే మనకు నీళ్లు వస్తాయి.

నల్గొండ జిల్లాలో పులిచింతల డ్యామ్ వలన నల్గొండ జిల్లావాసులకు ఎక్కువ లాభం కలగడం లేదు. గ్రౌండ్ వాటర్ పెరుగుతుందని నల్గొండ వాసులు అనుకున్నారు కానీ అలా పెరగడం లేదు. టెయిలెండ్ ప్రాంతానికి సాగునీరు అందించే ప్రయత్నం చెయ్యాలి. రానున్న రోజుల్లో ప్రతిపక్షాలను కూడా కలుపుకొని పోయి ఎక్కడైనా ఏదైనా అభ్యంతరం ఉన్నా ఒక బాధ్యత కలిగిన ప్రతిపక్షాలుగా చెప్పేటువంటి అధికారం మాకు ఉంది. కొన్ని పొరపాట్లు మీరు చెయ్యవచ్చు, కొన్ని మేమూ చెయ్యవచ్చు. రాబోయే రోజుల్లో కూడా ముఖ్య మైన విషయాలపై నిర్ణయం తీసుకునేటప్పుడు అన్ని పార్టీలను కలుపుకొని ముందుకు తీసుకొనిపోతే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

ఈ రోజు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో చూపిన వాటిని వాస్తవంగా జరగాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ నారదాసు లక్ష్మణ రావు: అధ్యక్షా,తెలంగాణ చరిత్రలో ఈ రోజు సుదినం, సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు ఈ రోజు. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు గారు 3 గంటలపాటు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నభూతో, నభవిష్యత్‌గా ఉంది. నా స్వప్నం- నా ధ్యేయం అని చెప్పిన కే. చంద్రశేఖర్ రావు గారు ఆనాడు ప్రకటించి ఉద్యమం

ప్రారంభించిన తరువాత, తెలంగాణ రాష్ట్రం సాకారమైన తరువాత కోటి ఎకరాలకు నీళ్లు అందించడం అని చెప్పి ప్రతిన బూనడం అంటే తెలంగాణ రైతుల జీవితాలలో ఆశలు చిగురిస్తున్న వేళ ఇది.

క్షీర విప్లవాలు, హరిత విప్లవాలు, సంపూర్ణ విప్లవాలు, సామాజిక విప్లవాలు రకరకాల విప్లవాలు చూశాం. కానీ ఈ రోజు జల విప్లవానికి నాంది పలికింది. కోటి ఎకరాలకు నీళ్లు రాబోతున్నాయి. అసలు తెలంగాణ ఉద్యమం అంతా నీటి చుట్టూ తిరిగింది.

తెలంగాణ ఉద్యమానికి కారణాలు 3 రకాలు అవి నీళ్లు, నిధులు, నియామకాలు వీటిలో ముఖ్యమైనది నీళ్లు. కృష్ణా నది ఉన్నా చుక్క నీరు లేదు. కే.చంద్రశేఖర్ రావు ఉద్యమాన్ని ప్రారంభించిన రోజు ముఖ్యమంత్రులను ప్రశ్నించారు కృష్ణా నదిలో మా వాటా ఎంత? గోదావరిలో మా వాటా ఎంత? మాకు ఎన్ని టి.యం.సీల నీరు ఇస్తారు అని ప్రశ్నించడం జరిగింది. తెలంగాణ ప్రజలకు నీటి మీద, నీటి పారుదల మీద అవగాహన కలిగింది అంటే తెలంగాణ ఉద్యమం తరువాతనే. ఈ సందర్భంగా మీకు రెండు పాటలు వినిపించదలుచుకున్నాను.

గోదారి గోదారి ఓహో పారేటి గోదారి
చుట్టూ నీళ్లు ఉన్నా చుక్కా దొరకని ఎడారి
మా భూమి మాది తెలంగాణ భూమి.

తలాపున పారుతుంది గోదారి
నీ చేను నీ చెలక ఎడారి
రైతన్న నీ బ్రతుకు అమాసా
ఎన్‌టిపిసి చూస్తుంది తమాషా

పల్లెపల్లెనా పల్లేర్లు మొలిచే పాలమూరులోనా
పల్లెపల్లెనా పల్లేర్లు మొలిచే తెలంగాణలోనా
పల్లెపల్లెనా పల్లేర్లు మొలిచే మా తెలంగాణలోనా

వానమ్మా వానమ్మా ఒక్కసారన్నా వచ్చిపోవే వానమ్మ
చేలల్లో నీళ్లు లేవు, చెలకల్లో నీళ్లు లేవు
వాగులో నీళ్లు లేవు, వంకల్లో నీళ్లు లేవు
నిన్ను నమ్మిన రైతు కళ్లలో నీళ్లు లేవు
వానమ్మా వానమ్మా ఒక్కసారన్నా వచ్చిపోవే వానమ్మ

ఈ విధంగా తెలంగాణ ఉద్యమం అంతా నీటి చుట్టూనే తిరుగుతుంది. ఈ మహత్తరమైన ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి పూనుకున్న కె. చంద్రశేఖర్ రావు గారు తెలంగాణ చరిత్రలో, దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు కె.చంద్రశేఖర్ రావు గారికి, హరీష్ రావు గారికి, మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ టి.హరీష్ రావు : అధ్యక్షా, మన ముఖ్యమంత్రి గారు కే.చంద్రశేఖర్ రావుగారు దేశంలోనే ఒక ఆదర్శమూర్తిగా ఒక ముఖ్యమంత్రిగారు టెక్నాలజీని ఉపయోగిస్తూ పూర్తి స్థాయిలో సభ్యులకు, రాష్ట్రప్రజలందరికి తెలంగాణ ప్రజల నీటి అవసరాలను ఎలా తీర్చుకోబోతున్నాం, ఈ రోజు ఉన్న పరిస్థితి ఏమిటి, భవిష్యత్‌లో రాబోతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఎలా పనిచేయాలనుకుంటున్నదో దానిని సభలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించడం జరిగింది.

దురదృష్టవశాత్తు ప్రతిపక్షాలవారు ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీవారు ఎందుకు వాకౌట్ చేసారో అర్థం కావడం లేదు. వాళ్లు వాకౌట్ చేసి సెల్ఫ్‌గోల్ కొట్టుకున్నారని మేము భావిస్తున్నాం. ఈ రోజు ముఖ్యమంత్రిగారు నోటి మాటల ద్వారానేగాక, వాస్తవిక పరిస్థితులను కూడా వివరంగా తెలిపే ప్రయత్నం చేశారు. దేశానికే ఆదర్శవంతంగా నిలిచి అభినందించవలసినది పోయి, అనుమానాలు ఏమైనా ఉంటే తీర్చుకోవలసినది పోయి తమ తప్పులు బయటపడతాయని, తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి వాకౌట్ చేశారని రాష్ట్ర ప్రజలందరూ భావిస్తున్నారు. వాళ్లు కూడా పాల్గొని ఉంటే సంతోషించేవాళ్లం. వాళ్లకి ఏమైనా అనుమానాలు ఉంటే,

సూచనలు ఇచ్చుంటే తప్పకుండా స్వీకరించేవాళ్లం. ఈ రోజు ముఖ్యమంత్రిగారు వాస్తవ పరిస్థితిని రాష్ట్రంలో ఉన్న సాగునీటిరంగం మొత్తాన్ని ఆవిష్కరించి సభ ముందు, సభ ద్వారా రాష్ట్రప్రజలందరికీ తెలిపే ప్రయత్నానికి శ్రీకారం చుట్టడం జరిగింది. రాష్ట్రం ఏర్పాటైంది, మన మిగులు నీరు మనం సాధించుకున్నాం. ఇప్పుడు నియామకాల ప్రక్రియలో 20, 30 రకాల ఉద్యోగాలకు ప్రకటనలు ఇవ్వడం జరిగింది. నీటి విషయంలో తెలంగాణలో నీళ్లు ఎక్కడ ఉన్నాయి, ఇప్పటికే ప్రాజెక్టులు కట్టి నీళ్లు రాక వట్టి పోయిన ప్రాజెక్టులకు ఎంత పూర్వటి వైభవం తీసుకురావాలో మన ముఖ్యమంత్రి గారు వివరించారు.

రామచంద్రరావుగారు మాట్లాడుతూ పెండింగ్ ప్రాజెక్టులను ఏ విధంగా పూర్తి చేస్తారని అడిగారు. ముఖ్యమంత్రి గారు అదే చెప్పారు మహబూబ్ నగర్ జిల్లా కల్వకుర్తిలో 3,40,000 ఎకరాలకు నీళ్లు రావలసి ఉండగా ఈ సంవత్సరం జులై నాటికి 1,50,000 ఎకరాలకు నీళ్లు ఇవ్వడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో యుద్ధప్రాతిపదికపై పనులు నడిపిస్తోంది. బీమాగాని, కోయిల్ సాగర్ గానీ, నెట్టెం పాడులో కూడా పూర్తి స్థాయిలో భూసేకరణ వేగవంతం చేస్తూ అక్కడ అన్ని కాంట్రాక్ట్స్ కూడా స్టార్ట్ అవుట్ చేసి వారం వారం మానీటర్ చేస్తూ, అలాగే మహబూబ్ నగర్‌లోని పెండింగ్ ప్రాజెక్ట్స్ దాదాపు 8 లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వగలిగే ప్రాజెక్టులను పూర్తి చేస్తూ ఖరీఫ్‌కు సగమైనా నీళ్లు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తుంది. వచ్చే సంవత్సరానికి ఖచ్చితంగా మహబూబ్ నగర్ జిల్లాలోని 4 పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచెయ్యడానికి ప్రయత్నాలు చేస్తుంది.

రీ - ఇంజనీరింగ్‌లో ఖర్చు పెట్టింది ఏమి చేస్తారని అన్నారు. దాని మీద కూడా ప్రభుత్వం దృష్టిపెట్టింది. రీఇంజనీరింగ్ ద్వారా ఎక్కువ సాగునీరు తెచ్చుకోవడానికి, ఎక్కువ సామర్థ్యం గల రిజర్వాయర్‌లను నిర్మించుకోవడంతోబాటు, జరిగిన పనులను, పెట్టిన ఖర్చులను కూడా సాధ్యమైనంత వరకు ఉపయోగించుకునే విధంగా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంది.

అదే విధంగా మా ఎం.ఎల్.సి. లక్ష్మణరావుగారు అడిగినట్టుగా ప్రాణహిత ప్రాజెక్టు అంటే గ్రావిటీ నుండి నీరు వస్తుండేది, ఇప్పుడు లిఫ్ట్ పెడుతున్నారు అని అన్నారు. అసలు ప్రాణహితలో గ్రావిటీ లేదు అది లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు. కానీ 152 మీటర్లకు అగ్రిమెంట్ చేసుకుంటే మనం తగ్గించామని, గతంలో గ్రావిటీ ద్వారా నీళ్లు సరఫరా చేస్తే ఇప్పుడు లిఫ్ట్‌ద్వారా నీళ్లు సరఫరా చేస్తున్నారు అని ఒక అబద్ధాన్ని 100 సార్లు అంటే నిజమైతదనే ధోరణిలో ప్రతిపక్షం వ్యవహరించడం దురదృష్టకరం. వాళ్లు సభలో ఉండి ప్రశ్నిస్తే చాలా సంతోషించేవాళ్లం, వాస్తవాలు చెప్పే అవకాశం ఉండేది. ఆదిలాబాద్ జిల్లాకు కూడా 2 లక్షల ఎకరాలకు ప్రభుత్వం నీళ్లు ఇవ్వబోతుంది. వాస్తవానికి 150 మీటర్ల అగ్రిమెంటు కాలేదు, కానీ 148మీటర్లకి అగ్రిమెంటు చేసుకుంటే 1.8 టి.యం.సీ.ల నీళ్లు రిజర్వాయర్‌లో ఉంటాయి, రోజుకు 0.5 టి.యం.సీ చొప్పున తీసుకుంటే దాదాపు 90 రోజులు 45 టి.యం.సీ.ల నీటిని తీసుకునే అవకాశం ఉంటుంది. కానీ 2 లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలంటే మనకు 22 టి.యం.సీ.ల నీళ్లు సరిపోతాయి. చిన్న చిన్న రిజర్వాయర్లు కట్టుకొని, లిఫ్ట్ ఇరిగేషన్లు పెట్టుకొని 2 లక్షల ఎకరాలకు ఆదిలాబాద్‌లో కూడా మనం ప్రాణహిత ద్వారా నీళ్లు ఇవ్వబోతున్న విషయాన్ని మీకు తెలియజేస్తున్నాం. ఎవ్వరు ఏ సూచనలు, సలహాలు ఇచ్చినా తప్పకుండా స్వీకరిస్తాం, అంతిమంగా ఏ విధంగానైతే రాజకీయాలకు అతీతంగా తెలంగాణను సాధించుకున్నామో, ఇప్పుడు కూడా మనం అందరం కలిసికట్టుగా కృషి చేసి ఆనాడు దాశరథిగారు చెప్పినట్టుగా "తెలంగాణ కోటి రతనాల వీణ"ని ఈ రోజు "నా తెలంగాణ కోటి ఎకరాల మాగాణి" గా తీర్చిదిద్దుకోవడంలో అందరూ కలిసి రావాలని కోరుకుంటూ మీ అందరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

4.00 మ.

## VI. STATISTICS FOR THE 4TH SESSION

MR.CHAIRMAN: Now, statistics for the 4th Session from 12.03.2016 to 31.03.2016:

STATISTICS FOR THE FOURTH SESSION OF THE TELANGANA LEGISLATIVE COUNCIL HELD FROM 12.03.2016 TO 31.03.2016

| | | |
|---|---|---|
| 1. No. of days for which the Council sat | .. | 15 |
| 2. No. of Hours for which the Council worked | .. | 56 Hrs. 21 Mts. |
| 3. No. of Starred Questions answered orally | .. | 84 |
| 4. No. of answers to Starred Questions placed on the Table of the House on 29.03.2016 | .. | 20 |
| 5. No. of answers to Un - starred Questions PLACED ON THE Table of the House on 29.03.2016 | .. | 11 |
| 6. No. of Short Notice Questions answered / Deemed answered | .. | 2 |
| 7 No. of Short Discussions Answered | .. | 4 |
| 8. No. of Speeches made by the Members | .. | 96 |
| 9. No. of Bills Passed | .. | 12 |

**PARTY POSITION IN THE COUNCIL AS ON 31.03.2016**

| | | |
|---|---|---|
| 1. Telangana Rashtra Samithi | ... | 21 |
| 2. Indian National Congress | ... | 08 |
| 3. All India Majlis Ittehad-Ul-Muslimeen | ... | 02 |
| 4. Bharatiya Janata Party | ... | 01 |
| 5. Progressive Recognised Teachers Union | ... | 02 |
| 6. Nominated | ... | 06 |
| *TOTAL* | ... | **40** |

Now, with the consent of the House, I adjourn the House ***sine die***.

(The House then adjourned ***sine die*** at 4.00 P.M.)

* * *

“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”